జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

గౌతమి

వెల్గటూర్, మార్చి 31: ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన వంగపల్లి గౌతమి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వడ్లూరి రాజేందర్, జిట్టబోయిన శ్రీను తెలిపారు. గౌతమి ఏప్రిల్ ఒకటి నుంచి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హత్రాస్‌లో జరిగే 53వ జాతీయ స్థాయి సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొననున్నది. గౌతమిని ఎంఈవో రామచంద్రం, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు, మాజీ సైనికులు ముదుగంటి వెంకటరమణారెడ్డి, ఒజ్జల మహేశ్, ఎండీ అఫీజ్, శ్రీను, సంయుక్త కార్యదర్శి అశోక్, సీనియర్ క్రీడాకారులు బాస మహేశ్, జైనపురం సాయికుమార్, మౌనిక, సనా, గ్రామస్తులు అభినందించారు.

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకుడికి సత్కారం

సంతోష్‌ను సన్మానిస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి

కథలాపూర్, మార్చి 31: కథలాపూర్ మండలం భూషణ రావుపేట గ్రామానికి చెందిన ఏనుగు సంతోష్ అగ్నిపథ్‌కు ఎంపికయ్యాడు. కాగా, సంతోష్‌ను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సోమవారం శాలువాతో సన్మానించారు. గ్రామీణ ప్రాంత యువకుడు దేశ భద్రత కోసం సేవలందించే అగ్నిపథ్‌కు ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. అలాగే, యువకుడితో పాటు తల్లిదండ్రులను నాయకులు శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాయకులు బద్ధం మహేందర్‌రెడ్డి, గడ్డం శేఖర్‌రెడ్డి, పూండ్ర జనార్దన్‌రెడ్డి, దూలూరి శేఖర్‌రెడ్డి, సూర్నెని వినోద్‌రావు, జవిడి తిరుపతిరెడ్డి, బద్ధం మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, మార్చి 31: జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాలలోని డబుల్ బెడ్రూం ఇండ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు అడువాల జ్యోతి-లక్ష్మణ్, శ్రీనివాస్, నాగయ్య, బాలే శంకర్, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఏస్కోనిగుట్ట కాలనీని ఆనుకొని నిలిచిన మురుగు నీటిలో పందుల స్వైర విహారం

ఏస్కోనిగుట్ట కాలనీలో ఇండ్ల మధ్యలో పేరుకుపోయిన చెత్తాచెదారం

శివారు కాలనీలపై పట్టింపేది?

- మట్టి రోడ్లపైనే ప్రయాణం
- అధ్వానంగా మురుగు కాలువలు
- ఆందోళనలో ప్రజలు

కోరుట్ల, మార్చి 31: కోరుట్ల మున్సిపల్ పరిధిలోని శివారు కాలనీలను ఎవరూ పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు మట్టి రోడ్లపై ప్రయాణం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువల నిర్మాణంతో వ్యాధుల బారిన పడుతున్నారు. స్థానిక మాదాపూర్ కాలనీలో సుమారు 600 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలాలు, అసంపూర్తి నిర్మాణాలు చుట్టు పక్కల నివాసితులకు ఇబ్బందికరంగా మారాయి. ఏళ్లకు ఏళ్లుగా ఇండ్లు మూలకు పడడంతో చెత్తాచెదారంతో పందులకు ఆవాసంగా మారాయి. మురుగు కాలువలు, సీసీ రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. పన్నులు వసూలు చేస్తున్నా అధికారులు సౌకర్యాలు కల్పించడంలో విఫలం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

దోమలకు ఆవాసంగా ఏస్కోనిగుట్ట

పట్టణ శివారులోని ఏస్కోనిగుట్టలో మురుగు కాలువ నిర్మాణం అస్తవ్యస్తంగా మారడంతో మురుగు నీరు ఇండ్ల మధ్యలో చేరి దోమలు, పందులకు ఆవాసంగా మారింది. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. మురుగు కాలువల్లోని నీరు కాలనీ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చేరి పెద్ద మడుగు ఏర్పడింది. దీంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పందుల స్వైర విహారంతో కాలనీ మురికి కూపంగా మారింది. కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించక పోవడంతో ఇండ్లల్లోకి దుమ్ము, దూళి చేరి ఇబ్బందిపడుతున్నారు.

దోమల బాధ భరించలేకపోతున్నం

సాయంత్రం అయిందంటే చాలు ఇండ్లలోకి విపరీతంగా దోమలు వస్తున్నాయి. కాలనీలోని మురుగు నీరంతా ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల బారిన పడి రోగాల పాలవుతున్నం. అధికారులు స్పందించి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. - భాగ్యలక్ష్మి, ఏస్కోనిగుట్ట (కోరుట్ల)

ఇబ్బంది పడుతున్నం

మా కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేక అవస్థలు పడుతున్నం. మురుగు కాలువలు లేక నీరంతా మట్టి రోడ్లపై నిలిచి చిత్తడిగా మారుతున్నది. వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇండ్ల మధ్యలో అసంపూర్తి నిర్మాణాలు ఇబ్బందికరంగా మారాయి. ఇండ్లను నిర్మించక అలాగే వదిలి వేయడంతో పిచ్చి మొక్కలు పెరిగి విష కీటకాలు సంచరిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి. - చంద్రశేఖర్, మాదాపూర్ కాలనీ (కోరుట్ల)

ఫేస్‌బుక్ మిత్రుల ఔదార్యం

- ధర్మపురి వాసి పోస్టుకు స్పందన
- చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తికి ఆర్థిక సాయం

ధర్మపురి, మార్చి 31: ఫేస్‌బుక్‌లో ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు పెట్టిన పోస్టుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఫేస్‌బుక్ మిత్రులు స్పందించి చిత్తూరు జిల్లావాసికి చేయూతనందించారు. వివరాల్లోకి వెళ్తే.. చిత్తూరు జిల్లా కేంద్రానికి చెందిన కోన నిరంజన్ బాబు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఓ కోచింగ్ సెంటర్‌లో అటెండర్‌గా పని చేస్తున్నాడు. గత జనవరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి, వెన్నెముకకు తీవ్ర గాయాలు కావడంతో మంచానికే పరిమితమయ్యాడు. నిరంజన్‌బాబు వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతుండగా, విషయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేశ్ స్పందించాడు. నిరంజన్ పరిస్థితికి అక్షర రూపం ఇచ్చి మిత్రులు ఆదుకోవాలని కోరుతూ అతని బ్యాంక్ ఖాతా వివరాలతో మార్చి 3న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు. ఈ పోస్టుకు స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన మిత్రులు కలిసి రూ.1.27 లక్షలను నిరంజన్ ఖాతాలో జమ చేశారు. దాతల విరాళాలతో హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో నిరంజన్ చికిత్స పొందుతున్నట్లు రమేశ్ తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు సముచిత స్థానం

ఈద్గా వద్ద ముస్లింలతో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, మార్చి 31: బీఆర్ఎస్ పాలనలో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించామని, కాంగ్రెస్ పాలనలో పట్టించుకునే నాథుడే లేడని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పేర్కొన్నారు. జగిత్యాలలోని ఈద్గా, ఖిల్లా మసీదు వద్ద సోమవారం ఆమె ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో మైనార్టీలకు చేసిందేమీ లేదన్నారు. రంజాన్‌కు తోఫా కూడా పంపిణీ చేయలేదన్నారు. మైనార్టీ స్కూళ్లను కూడా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం చేస్తున్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో హోంమంత్రిగా మైనార్టీ వర్గానికి చెందిన మహమూద్ అలీని నియమించి సముచిత గౌరవం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో మైనార్టీ వర్గానికి చెందిన ఒకరికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, దేవేందర్ నాయక్, శీలం ప్రవీణ్, అనురాధ, నక్క గంగాధర్, ప్రతాప్, ప్రణయ్, భగవాన్, మనోజ్, అనిల్, రియాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి: బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, మార్చి 31: మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన మోతె నర్సమ్మ ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని సోమవారం మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దేశవేని కృష్ణ పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

సారంగాపూర్, మార్చి 31: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి, తుంగూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పరామర్శించారు. అలాగే, కొల్వాయిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గాజర్ల అంజన్నను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి

జగిత్యాల రూరల్, మార్చి 31: మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన దాసరి లచ్చయ్య(54) సోమవారం ఈతచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోవడంతో మృతి చెందాడు. లచ్చయ్య భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

2న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

కోరుట్ల, మార్చి 31: పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏప్రిల్ 2న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు బుధవారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. డిగ్రీలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులై, 30 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 81067 64653లో సంప్రదించాలన్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

సత్యనారాయణను సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

మెట్‌పల్లి రూరల్, మార్చి 31: మండలంలోని ఆత్మకూర్-మెట్‌పల్లి పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా నడికట్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు. సోమవారం సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాశ్వత గౌరవాధ్యక్షుడిగా బండి గంగాధర్, ఉపాధ్యక్షులుగా గంగుల అంజయ్య, బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మ్యాన లింబాద్రి, కోశాధికారిగా మ్యాన ప్రసాద్, సహాయ కార్యదర్శిగా విజయ్, సభ్యులుగా నడికట్ల రమేశ్, చిలివేరి విద్యాసాగర్, బాస నరేందర్, రాపెల్లి రవి, రమేశ్ ఎన్నికయ్యారు. కాగా, మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణను సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

పశుగ్రాసం విత్తనాల పంపిణీ

పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేస్తున్న వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి

జగిత్యాల రూరల్, మార్చి 31: జగిత్యాల రూరల్ మండలం పొలాస పశువైద్య ఉపకేంద్రంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ మాట్లాడుతూ, పశుగ్రాసం విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

గందరగోళంగా వాహనాల పార్కింగ్ వేలం

ధర్మపురి, మార్చి 31: ధర్మపురి పురపాలక సంఘ కార్యాలయంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వాహనాల పార్కింగ్ కోసం మార్చి 27న బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఆరుగురు ఒక్కొక్కరూ రూ.3 లక్షల డీడీ తీసి వేలం పాటలో పాల్గొన్నారు. అయితే, ధర్మపురికి చెందిన అప్పం తిరుపతి మునుపెన్నడూ లేనంతగా రూ. 60 లక్షల 75 వేలకు దక్కించుకున్నాడు. తిరుపతి తర్వాత ధర్మపురికి చెందిన కాశెట్టి రాజేశ్ రూ. 60 లక్షల 70 వేల వరకు పాట పాడారు. తిరుపతి మార్చి 31 వరకు సగం డబ్బులు మున్సిపల్ కార్యాలయంలో చెల్లించి ఏప్రిల్ ఒకటి నుంచి వాహన పార్కింగ్ రుసుం వసూలు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ, తనతో కాదని తిరుపతి అధికారులకు సరెండర్ అయ్యాడు. వేలం దక్కించుకున్న తర్వాత తప్పుకొంటే నిబంధనల ప్రకారం రూ.3 లక్షల డీడీ రద్దు చేయాల్సి ఉంటుంది.

ధర్మపురి మున్సిపల్ కార్యాలయం

తర్వాత వేలం పాట దక్కించుకున్న వ్యక్తికి దగ్గరగా రూ.60 లక్షల 70 వేలకు పాడిన వ్యక్తికి వాహనాల పార్కింగ్ అప్పగించాల్సి ఉంటుంది. రెండో వ్యక్తి కూడా వద్దంటే మూడో పాటదారుడిని సంప్రదించాల్సి ఉంటుంది. ముగ్గురూ సరెండర్ అయిన సందర్భంలో ముగ్గురి డీడీలను జప్తు చేసి మున్సిపల్ కార్యాలయానికి చెందిన బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. ముగ్గురి డీడీలను జప్తు చేసిన తర్వాత, రెండో సారి వేలం పాట నిర్వహించేందుకు బహిరంగంగా ఒక తేదీని దిన పత్రికల్లో ముందుగానే ప్రకటించి, దాని ప్రకారం రెండోసారి వేలం పాట నిర్వహించాల్సి ఉంటుంది. కానీ, ఇవేమీ చేయకుండానే నిబంధనలకు విరుద్ధంగా డీడీలను జప్తు చేయకుండా, రెండో వేలం పాట తేదీని అధికారికంగా ప్రకటించకుండా గుట్టు చప్పుడు కాకుండా ఆదివారం పండుగ పూట ఓ నలుగురు వేలం పాట దారులను పిలిపించి రెండోసారి వేలం పాట నిర్వహించారు. రెండోసారి వాహనాల పార్కింగ్ కోసం రూ. 41 లక్షల 20 వేలకే ఓ వ్యక్తి దక్కించుకున్నట్లు తెలిసింది. కాగా, ఈ విషయమై 'నమస్తే తెలంగాణ' మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌ను వివరణ కోరగా వాహనాల పార్కింగ్ వేలం పాటను రెండు సార్లు నిర్వహించి రద్దు చేసినట్లు తెలిపారు. ఈనెల 27న మొదటిసారి నిర్వహించినప్పుడు అత్యధికంగా రూ.60 లక్షల 75 వేలకు తిరుపతి దక్కించుకొని, తన వల్ల కాదని సరెండర్ కాగా... రెండోసారి నిర్వహించినప్పుడు అతి తక్కువగా రూ. 41 లక్షల 20 వేలకే ఓ వ్యక్తి దక్కించుకోగా.. ఈ రెండింటినీ రద్దు చేశామని తెలిపారు. కాగా, మొదటిసారి వేలం పాటలో పాల్గొని వాహనాల పార్కింగ్‌ను దక్కించుకొని తప్పుకున్న వారి డీడీ జప్తు చేశారా అని ప్రశ్నించగా.. వరుసగా సెలవులు ఉన్నందున కలెక్టర్‌కు అప్పగించినట్లు తెలపడం కొసమెరుపు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Sales Executives @ Karimnagar, Unic Chem Technologies to make Best Future in Water Treatment Plants & Chemicals. Ph: 9573244611, raju@unicchem.com
NT-330931

డాక్యుమెంట్స్ పోయినది

★గండిపోట అయిలయ్య S/o. ఉప్పలయ్య, పేరు మీద గల విక్రయ దస్తావేజు నెం. 2727/1997 గలది బోత్తలపల్లి నుండి సైదాపూర్‌కు పోతున్న సందర్భంలో పోయినది. ఇది దొరికిన వారు Cell No: 84519 58499 నెంబరుకు సంప్రదించగలరు.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మారుతీనగర్: వెంకట్రావుపేటలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల: పట్టణంలో ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

- ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు

జగిత్యాల/ధర్మపురి/కోరుట్ల/పెగడపల్లి/సారంగాపూర్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/కథలాపూర్/ మారుతీనగర్/ కోరుట్ల రూరల్/ వెల్గటూర్/ గొల్లపల్లి/ మేడిపల్లి, మార్చి 31: జిల్లా వ్యాప్తంగా ముస్లింలు సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరి కొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అలాగే, ఈద్గాల వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట ఈద్గా వద్ద ముస్లింలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట ఈద్గా మైదానంలో ముస్లింలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు అతిక్, మోసీన్, జాల వినోద్‌కుమార్, కృష్ణంరాజు, చిత్తరి ఆనంద్, తదితరులున్నారు. జిల్లా కేంద్రంలోని మంచి నీళ్ల బావి ఈద్గా వద్ద, ఖిల్లా జగిత్యాలలో ముస్లింలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ముస్లింలకు బీఆర్ఎస్ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి ఈద్గా వద్ద ముస్లింలకు విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మపురి: పట్టణంలో ముస్లింలతో కలిసి ప్రార్థన చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సత్కారం

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి జ్ఞాపిక అందజేస్తున్న చెన్నమాధవుని శ్రీదేవి

కోరుట్ల, మార్చి 31: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని అయ్యప్పగుట్ట ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు చెన్నమాధవుని శ్రీదేవి ఉద్యోగ విరమణ పొందగా, స్థానిక 'రారాజు' ఫంక్షన్ హాల్‌లో సోమవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, విధి నిర్వహణలో చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని పేర్కొన్నారు. అనంతరం శ్రీదేవికి జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు పేర్ల సత్యం, రాజేశ్, ఎంఈవో గంగుల నరేశం, ప్రభుత్వ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల నిరసన

నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ముస్లింలు

కొడిమ్యాల, మార్చి 31: మండల కేంద్రంలో ముస్లింలు రంజాన్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు కట్టుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

చెక్కు అందజేత

జగిత్యాల, మార్చి 31: జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన హోంగార్డు తొగిటి రాధ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతిచెందింది. రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసింది. కాగా, జగిత్యాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ రాధ కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, గోలి శ్రీనివాస్, ఏడీఈ జవహర్‌నాయక్, టౌన్ ఏఈలు సతీశ్, సంతోష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కోరుట్ల రూరల్, మార్చి 31: మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన అల్వాల సుకన్య, దీపిక తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందారు. చిన్నారులకు గ్రామానికి చెందిన దువ్వ రాజు-మమత దంపతుల కుమారుడు వివాన్ పుట్టిన రోజును పురస్కరించుకొని రూ.5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్యావనపెల్లి రామకృష్ణ, దువ్వ గంగాధర్, చింతకింది శ్రీహరి, రాణవేణి సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

కొడిమ్యాల, మార్చి 31: మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని కడమేడ సాహితీ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. కవులు తమ కవిత్వాలను చదివి వినిపించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు సన్మానం చేసి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడమేడ సాహితీ సభ్యులు మల్లారపు రాజయ్య, పర్లపల్లి జితేందర్, బొమ్మ సురేష్, ఏనుగు ఆదిరెడ్డి, ఇనుగంటి సత్యానందం, గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొలువు రాలేదని..

- మనస్తాపంతో యువతి ఆత్మహత్య
- కథలాపూర్‌లో విషాదం

శృతి (ఫైల్)

కథలాపూర్, మార్చి 31: గ్రూప్-1, 2 పరీక్షలు రాసినప్పటికీ.. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో మనస్తాపం చెంది ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆకుల శృతి(27) ఎంకాం పూర్తి చేసి, గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమైంది. గ్రూప్-1, 2 పరీక్షలు రాసింది. అయితే, ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ఆశించిన స్థాయిలో ర్యాంక్ రాకపోవడం, తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురై మంచానికి పరిమితం కావడంతో కలత చెందింది. అలాగే, ఏడాదిగా కడుపు నొప్పితో బాధపడుతూ పలు దవాఖానల్లో చేయించుకోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడింది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన శృతి సోమవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. శృతి తల్లి రోజా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు